<u>విషయము నెం. 259</u>

విషయముః నగరాభివృద్ధి సంస్థ భూ అధిగ్రహణము - అనకాపల్లి
గ్రామములో సర్వే నెం.1567 మరియు 1568 -
బ్లాకు నెంబరు - 5 - భూ అధిగ్రహణము గురించి.

-.....-

నగరాభివృద్ధి సంస్థ వారిచే తమ లేఖ రి.క.నెం. 474/81/బి1/తే.16-3-82 ది అనకాపల్లి గ్రామ సర్వే నెంబర్లు 1567 మరియు 1568 లో ఎ.12.92 సెంట్లు భూమిని సామూహిక నగరాభివృద్ధి పథకము క్రింద భూ గ్రహణ అధికారికి భూ అధిగ్రహణమునకై అవసరమైన ప్రతిపాదనలు పంపబడినవి. 4(1) నోటిఫికేషను ప్రతిపాదనలు ఆమోదించబడి తే.20-6-89దిన ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించబడినవి. 5ఎ విచారణ తే.5-9-89న జరుపబడినది.

ఈ విషయము ఇలా ఉండగా బ్లాకు నెం.5 సర్వే నెం.1567 మరియు 1568 రైతులు హైకోర్టులో రిట్‌పిటీషను నెం.1260/92 దాఖలు చేసిరి. ఈ రిట్‌పిటీషను నెం.1260/92 ప్రకారము సదరు విషయములో ఎటువంటి తదుపరి చర్య తీసుకొనకుండ ఉత్తర్వులు జారీచేసిరి.

నగరాభివృద్ధి సంస్థ హైకోర్టు ఉత్తర్వును పునఃపరిశీలించవల్సిందిగా కోరుతూ ధరఖాస్తు చేయడమైనది. సదరు విషయములో హైకోర్టు పునఃపరిశీలించి ఇదివరలో జారీచేసిన ఉత్తర్వులను ఈ క్రింది విధంగా మార్చినది. సెక్షను 4(1) నోటిఫికేషను ప్రకారము భూ అధిగ్రహణ చట్టము ననుసరించి, తదుపరి చర్యలు గైకొను నిమిత్తము నగరాభివృద్ధి సంస్థ వారికి ఆదేశములు జారీ చేయడమైనది.

పై రిట్‌పిటీషను నెం.1260/92 ఉత్తర్వులు ప్రకారము భూ గ్రహణ అధికారి ఎ.12.92 సెం. భూమికి ఎకరము ఒక్కంటికి రూ.40,000 చొప్పున ఎవార్డు పాసు చేయు నిమిత్తము ఎల్.ఎ.ఓ. తగిన నిధులు కోరిరి. సదరు విషయములో నగరాభివృద్ధి సంస్థ తగిన నిధులు తే.11-11-92న యిచ్చివేస్తూ, ఎల్.ఏ.ఓ.ను ఎవార్డు పాసు చేయవల్సిందిగా కోరుతూ కోర్టు ఉత్తర్వులు ఆఫీసు నిమిత్తార్థము పరిష్కరింపబడి, భూమి రైతులు వద్ద నుండి స్వాధీన పరుచుకొను నంతవరకు ఆ నష్టపరిహారము మంజూరు చేయవలసిందిగా కోరడమైనది. పై ఆదేశములను ననుసరించి భూ అధిగ్రహణ అధికారి పైనుదహరించిన భూమికి ఎవార్డు నెం.4/92 తే.11.11.92దిన ఎవార్డు పాసు చేయడమైనది.

ఈ విషయమిట్లుండగా అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ డి. వీరభద్రరావుగారు నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షులు వారికి పై ఎవార్డు లోని నష్టపరిహారమును చర్చలద్వారా పరిష్కరింపమని విన్నపము చేసినారు. తదుపరి తే.14.11.92దిన నగరాభివృద్ధి సంస్థ కార్యాలయములో రైతులతో ఒక సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశమునకు నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, బోర్డు సభ్యులైన శ్రీ సురేష్, శ్రీ పి.వి.రావు, శ్రీ డి. వీరభద్రరావు, ఎమ్.ఎల్.ఏ. మరియు అందరు రైతులు హాజరైరి. విషయము కూలంకషముగా

చర్చించి భూమిని కోల్పోయిన రైతులు ఎకరా ఒక్కంటికి 3.5 లక్షలు రూపాయలు నష్ట పరిహారము, వడ్డీ, సోలేషియముతో సహా, చెట్లు, నిర్మాణములు విలువ మినహాయించి పుచ్చుకొనుటకు అంగీకరించిరి. భూమిని కోల్పోయిన రైతులు హైకోర్టులో గల రిట్‌పిటీషనును వెనుకకు తీసుకొనుటకు ఎకరమునకు 3.5 లక్షల చొప్పున నష్ట పరిహారము లోక్‌అదాలత్ ద్వారా తీసుకొనుటకు అంగీకరించిరి.

పై నుదహరించిన అంశము పై తగు నిర్ణయము తీసుకొనుటకు నగరాభివృద్ధి సంస్థ ముందు ఉంచడమైనది.

SUBJECT NO.259 APPROVED.